## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్దిపేట   బుధవారం 4 జూన్ 2025   పేజీలు : 7 వెల : 2.00


# రేషన్ దుకాణాల ఎదుట జనం బారులు

## ఒక్కో కార్డుకు 30 నిమిషాల సమయం




రేషన్ దుకాణాల పేరెత్తితో జనం విసిగిపోతున్నారు. సన్న బియ్యం కోసం గంటల తరబడి నిలబెడుతున్నారని మండిపడుతున్నారు. తెల్లవారగానే సంచులు పట్టుకుని బారులు తీరాల్సిన పరిస్థితి నెలకొన్నదని భగ్గుమంటున్నారు. పనులు మానుకుని బియ్యం కోసం వేచి చూడాల్సిన పరిస్థితులు వచ్చాయని అసహనం వ్యక్తంచేస్తున్నారు. సాధారణంగా రేషన్ దుకాణాల వద్ద బియ్యం తీసుకునేందుకు అరగంట వరకు పట్టేదని, ఇప్పుడు గంటల తరబడి లైన్‌లలో నిలబడాల్సి వస్తున్నదని ఆగ్రహంగా చెప్తున్నారు.ఒక్కో నెల బియ్యం కోసం రెండేసి సార్లు వేలిముద్ర (థంబ్) వేయాల్సి వస్తున్నదని, మొత్తం మూడు నెలల బియ్యానికి ఆరుసార్లు థంబ్ పెట్టాల్సి వస్తున్నదని విసుగు చెందుతున్నారు. లైన్‌లో తమవంతు వచ్చాక తక్కువలో తక్కువ అరగంట సమయం తీసుకుంటున్నదని చెప్తున్నారు. సర్వర్ సరిగా పనిచేయక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అన్నీ కలిపి ఒకే స్లిప్పుగా ఇస్తే కొంచెమైనా ఇబ్బందులు తగ్గుతాయని అంటున్నారు.కొత్త కష్టాలు..ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని ఒకేసారి ఇస్తుండటం లబ్ధిదారులకు కొత్త కష్టాలు తెచ్చిపెట్టింది. గత నెల వరకు రేషన్ కోసం వెళ్తే.. బయట లైన్‌లో 15 నిమిషాలు నిలబడితే సరిపోయేది. నేరుగా సర్వర్ చెంతకు వచ్చేవారు. అక్కడ సర్వర్ మెషిన్‌లో ఒకసారి వేలిముద్రలు పెట్టి.. వచ్చే కోటా బియ్యాన్ని అదే సమయంలో తూకం చేసి ఇచ్చేసేవారు. కానీ, మూడునెలల బియ్యం ఒకేసారి ఇస్తుండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఒక్కో నెల కోటా బియ్యానికి ఒక్కోసారి తూకం వేయాల్సి వస్తున్నది. ఒక్కోనెల బియ్యంలోనూ కేంద్రం ఇచ్చే బియ్యానికి ఒకసారి, రాష్ట్ర కోటా బియ్యానికి మరోసారి వేలి ముద్ర వేయిస్తున్నారు. ఇలా మూడునెలలకు కలిపి ఆరుసార్లు వేలిముద్రలు వేస్తున్నారు. ఆయా కోటాల ప్రకారం ఆరుసార్లు బియ్యం తూకం చేస్తున్నారు.ఇది లబ్ధిదారులకు ఇబ్బందులు తెచ్చిపెడుతున్నది. ఒకేసారి మూడునెలల బియ్యం ఇస్తుండటంతో జనం రద్దీ పెరిగింది. రేషన్ దుకాణాల వద్ద బారులు పెరిగాయి. బయటే గంటల తరబడి నిలబడాల్సిన పరిస్థితి నెలకొన్నది. పొద్దున్నే లైన్‌లో 40 మంది నిలబడితే 25 మంది కోటా పూర్తయ్యేసరికే సమయం గడిచిపోతున్నది. సాయంత్రం మళ్లీ కొత్తగా మొదటి నుంచి లైన్‌లో వేచి చూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇది ఎక్కువ సమయాన్ని తీసుకుంటున్నదని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.గత నెల వరకు 12 కిలోల బియ్యం తీసుకున్నందుకు రేషన్ దుకాణాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఒకే స్లిప్ వచ్చేది. కానీ, ఇప్పుడు పరిస్థితి మారింది. ప్రతినెలా బియ్యానికి కేంద్రం స్లిప్పు ఒకటి, రాష్ట్రం స్లిప్పు మరోటి ఇస్తున్నారు. నెలకు రెండు స్లిప్పుల చొప్పున మూడు నెలల బియ్యానికి కలిపి ఒక్కో లబ్ధిదారుకు 6 స్లిప్పులు ఇస్తున్నారు. అంటే ఒక వ్యక్తి 36 కిలోల బియ్యం తీసుకుంటే కేంద్రానికి సంబంధించిన ప్రతి 10 కిలోలకు ఒక స్లిప్పు చొప్పున మూడు స్లిప్పులు, రాష్ట్ర వాటా ప్రతి 2 కిలోలకు ఒకటి చొప్పున మూడు స్లిప్పులు, ఇలా మొత్తం కలిసి ఒక్కో లబ్ధిదారు ఆరు స్లిప్పులు వచ్చేవరకు వేచి చూడాల్సిందే. ఆరుసార్లు వేలిముద్రలు వేయాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఇలా ఆరు స్లిప్పులు వచ్చేందుకు సర్వర్ దాదాపు 30 నిమిషాల సమయం తీసుకుంటున్నది.

## అల్వాల్ ప్రభుత్వ ఆసుపత్రిలో రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ మిషన్



అల్వాల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళలకు వచ్చే రొమ్ము క్యాన్సర్, ఇతర క్యాన్సర్లు తెలుసుకునే మిషన్ ను మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, డీఎంహెచ్ఓ ఉమాగౌరి, వైద్యులు, వైద్య సిబ్బంది స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రష్యా వైమానిక స్థావరాలపై డ్రోన్ దాడి

# రష్యన్ వ్యూహాత్మక మౌనం



రష్యా-ఉక్రెయిన్ మధ్య గత నాలుగేళ్ల నుంచి యుద్ధం నడుస్తోంది. ఇరు పక్షాలు భీకరదాడులు చేసుకుంటున్నాయి. ఉక్రెయిన్‌లో చాలా ప్రాంతాలు ధ్వంసం అయ్యాయి.అలాగే ఉక్రెయిన్ కూడా రష్యాపై డ్రోన్లు, క్షిపణి ప్రయోగాలు చేసింది. ఇలా రెండు దేశాల మధ్య 4 సంవత్సరాల నుంచి యుద్ధం నడుస్తోంది. అయితే ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడయ్యాక రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ఆపేందుకు శతవిధాలా ప్రయత్నించారు. సౌదీ అరేబియా వేదికగా రష్యాతో అమెరికా చర్చలు కూడా జరిపింది. ఇక స్వయంగా ట్రంప్-పుతిన్‌కు ఫోన్ చేసి కూడా మాట్లాడారు. అయినా కూడా చర్చలు సఫలీకృతం కాలేదు. తాజాగా ఇస్తాంబుల్ వేదికగా మరోసారి చర్చలకు సిద్ధపడుతున్న తరుణంలో ఉక్రెయిన్ ఊహించని రీతిలో రష్యా వైమానిక స్థావరాలపై డ్రోన్ దాడి చేసింది. దీంతో ప్రపంచమంతా ఒక్కసారిగా ఉలిక్కిపడింది. గొప్ప విజయం సాధించామంటూ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రకటించారు. అంతేకాకుండా ఈ ఆపరేషన్‌కు స్పైడర్ వెబ్‌గా నామకరణం చేశారు.అయితే ఉక్రెయిన్ దాడి చేసి దాదాపు 48 గంటలు అవుతున్నా ఇప్పటివరకు రష్యా అధికారికంగా ఎలాంటి ప్రకటనలు చేయలేదు. పుతిన్ కూడా ఎక్కడా స్పందించలేదు. అయితే దీని వెనుక వ్యూహాత్మక ప్రణాళిక ఏదో ఉందని నిపుణులు భావిస్తున్నారు. అందుకే ప్రస్తుతం రష్యన్ వ్యూహాత్మక మౌనం పాటిస్తోందని వార్తలు వినిపిస్తున్నాయి. కౌంటర్ ఎటాక్ చేసేందుకు రష్యా ప్రణాళికలు రచిస్తోందని తెలుస్తోంది. ఏం జరగబోతుందో చూడాలి.

## నడికుడ మండలంలో విషాదకర సంఘటన

# నీటిలో మునిగి ఇద్దరు మృతి




చేపలు పట్టేందుకు వెళ్లిన ఓ బాలుడు నీటిలో మునిగిపోవడంతో అతడిని కాపాడేందుకు ప్రయత్నించిన మరో వ్యక్తి సైతం చనిపోయాడు.ఈ ఘటన హనుమకొండ జిల్లా నడికుడ మండలం రాయపర్తి గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాయపర్తి గ్రామంలోని ఊర చెరువులో చేపలు పట్టేందుకు సోమవారం ముదిరాజ్ కులస్తులు వెళ్లారు. చెరువులోకి దిగి చేపలు పడుతున్న క్రమంలో వీర్ల హర్షిత్‌కుమార్ (14) నీటిలో మునిగిపోయాడు.గమనించిన కూరాకుల సురేందర్ (45) హర్షిత్‌ను కాపాడేందుకు ప్రయత్నించగా అతడు సైతం నీటిలో మునిగిపోయాడు. మిగతా వారంతా కలిసి హర్షిత్‌తో పాటు సురేందర్‌ను ఒడ్డుకు తీసుకొచ్చారు. కానీ అప్పటికే ఇద్దరూ చనిపోయారు. మృతుల కుటుంబసభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. విషయం తెలుసుకున్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పరకాల సీహెచ్‌సీ మార్చురీలో ఉన్న మృతదేహాలను పరిశీలించి, కుటుంబసభ్యులకు సంతాపం తెలిపారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

సోలార్ గృహ విద్యుత్ ఉత్పత్తి రంగంలో
సరికొత్త శకం...
మన జమ్మికుంటలో...
PM-సూర్య ఘర్ మఫ్ట్ బిజిలీ యోజన
తక్కువ ఖర్చుతో సోలార్ ప్యానల్స్
ఎంపిక కోసం ఇప్పుడే సంప్రదించండి...
కార్తీకేయ సోలార్ పవర్
SOLAR HOME
సిటికేబుల్ లైన్, పద్మశాలి భవన్ ప్రక్కన, పాత గ్రేన్ మార్కెట్ రోడ్, జమ్మికుంట.
సెల్ : 98499 96007 - బచ్చు తిరుపతి
సెల్ : 98496 58606 - కంకణాల సురేందర్‌రెడ్డి
ప్రధాన మంత్రి సూర్య ఘర్ ఉచిత సోలార్ విద్యుత్ ఉత్పత్తి పథకంలో భాగంగా ప్రతి ఇంటిపై 3KW యూనిట్‌ని ఇన్‌స్టాల్ చేయడం ద్వారా నెలకు 300 ఆపైన విద్యుత్ యూనిట్స్‌ని ఉత్పత్తి చేసి కేంద్ర ప్రభుత్వ వారు అందించే 78,000 రూ॥ సబ్సిడీని అందుకోవచ్చు.
ప్రొడక్ట్ వారంటీ వివరాలు :
- 25-30 సం॥ల ప్యానెల్ వారంటీ
- 7-10 సం॥ల ఇన్వర్టర్ వారంటీ మరియు 5 సంవత్సరాల సర్వీస్ వారంటీ
కావలసిన ఏరియా రూఫ్ టాప్ మీద లేదా రేకుల షెడ్ మీద 200-250 SFT
TATA POWER SOLAROOF
3KW యూనిట్‌ని పూర్తి ప్రాజెక్ట్ ధర రూ॥ 2,10,000/- మరియు 10,000/- రూ॥ ప్రతి కస్టమర్‌కు అదనంగా ఖర్చు అవుతుంది
1. Load Expansion Charges Rs. 1650/- per kilowatt (Expansion up to 3kilo watt by Customer)
2. Net Metering Charges Rs. 2950/-
3. TS REDCO fees Rs. 1850/-
4. Civil work cost approximately Rs. 2000/-
EMI ఆప్షన్ అందుబాటులో ఉంది
SBI Union Bank of India TGB

Prime Minister Surya Ghar Yojana Scheme

| S.No | Solar System Capacity | Total Project Cost (Customer To Pay Vendor) | DISCOM Feasibility Charges (Pay Online) | Govt. Subsidy (Will be credited to Customer A/C) | Effective Cost for Customer after Receiving Subsidy |
|---|---|---|---|---|---|
| 1 | 1 KW | ₹ 83,000/- | ₹ 2,950/- | ₹ 30,000/- | ₹ 55,950/- |
| 2 | 2 KW | ₹1,44,000/- | ₹ 2,950/- | ₹ 60,000/- | ₹ 86,950/- |
| 3 | 3 KW | ₹2,06,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,31,350/- |
| 4 | 4 KW | ₹2,59,600/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,84,550/- |
| 5 | 5 KW | ₹3,24,500/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 2,49,450/- |
| 6 | 6 KW | ₹3,89,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,14,350/- |
| 7 | 7 KW | ₹4,54,300/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,79,250/- |
| 8 | 8 KW | ₹5,19,200/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 4,44,150/- |
| 9 | 9 KW | ₹5,84,100/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,09,050/- |
| 10 | 10 KW | ₹6,49,000/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,73,950/- |

# చందుర్తిలో మినీ స్టేడియంకు ప్రభుత్వం కృషి చేయాలి



**-బిబిబిచందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ అజ్జు...**
**-బిబిచందుర్తిలో సిపిఎల్ 3 ప్రారంభం..**
**చందుర్తి జూన్ 03 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
చందుర్తి మండల కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేసి క్రీడలకు పెద్దపీట వేయాలని చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ అజ్జు అన్నారు... చందుర్తి మండల కేంద్రంలోని హై స్కూల్ మైదానంలో నిర్వహిస్తున్న సిపిఎల్ 3 క్రికెట్ టోర్నమెంట్ ను చందుర్తి సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్,మాజీ సర్పంచ్ గొట్టే ప్రభాకర్, కాంగ్రెస్ నేత పులి సత్యం గౌడ్ తో కలిసి ప్రారంభించారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు , క్రీడలతో మానసిక ఉల్లాసం ,శారీరక దారుఢ్యం పెరుగుతుందన్నారు. క్రీడ మైదానాలు లేకపోవడం వలన క్రీడాకారులు క్రీడలపై ఆసక్తి చూపలేకపోతున్నారని, వెంటనే ప్రభుత్వం అన్ని మండలాల్లో మినీ స్టేడియాలు ఏర్పాటు చేసినట్లయితే క్రీడాకారులకు ఎంతో ఉపయోగకరంగా ఉ ంటుందని ప్రభుత్వాన్ని కోరారు.. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గుగ్గిళ్ళ సాగర్ గౌడ్, రాకేష్, వెంకటేష్, యాకూబ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మహిళా భవనం ప్రారంభించిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజ్గిరి జిల్లా జూన్ 3 మన వార్త ప్రతినిధి అంతోని** : అల్వాల్ వెంకటాపురం డివిజన్లోని అశోక్ నగర్ వార్డు కార్యాలయం సమీపంలో స్థానిక కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ తో కలిసి మహిళా భవనం ప్రారంభించిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు,బిఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మారుపాక గ్రామంలో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమం



**వేములవాడ , జూన్ 03 (మన వార్త ప్రతినిధి నందు రావు)**వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం యొక్క బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో జూన్ 3న రైతులతో రైతువేదిక కార్యాలయం వద్ద నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు వరి పెసర విత్తనాలు ఇవ్వడం జరిగింది. ఇట్టి విత్తనాలు యూనివర్సిటీ ద్వారా ధ్రువీకరించబడినవి మరియు నాణ్యమైన కల్తీ లేని విత్తనాలు. వీటితో రైతులు స్వయంగా విత్తనోత్పత్తి చేసుకోవచ్చు. అనంతరం రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలతో మరియు అధికారులతో పంటకు సంబంధించిన విషయాలపై చర్చించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. రైతులు ఈ కార్యక్రమంలో తెలుసుకున్న అంశాలను పాటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, సిరిసిల్ల, వ్యవసాయ శాస్త్రవేత్తలు, పి. మాధవి, ఏఎంసీ ఛైర్మెన్ రొండి రాజు,వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ఏఎంసీ డైరెక్టర్ ఖమ్మం గణేష్ , విద్యాసాగర్ వ్యవసాయ డివిజనల్ అధికారి రామారావు, జి. సాయికిరణ్ మండల వ్యవసాయాధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం డి. ఇనామిల్, డి. రాజు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**-జిల్లా వైద్యాధికారి శ్రీరామ్..**
**చిన్న శంకరంపేటజూన్ 3(మన వార్త ప్రతినిధి నరేందర్)**
సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉ ండాలని జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ సూచించారు మంగళవారం చిన్న శంకరంపేట మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది ఆశా వర్కర్లతో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ మాట్లాడుతూ గ్రామాల్లో జ్వరం సర్వే నిర్వహించాలని సూచించారు, గ్రామాల్లో ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు, పిల్లలకు గర్భవతులకు అవసరమైన టీకాలను ఇప్పించాలన్నారు, నీటిని విలువ లేకుండా చూసుకోవాలని, నీరు నిల్వ ఉంటేనే దోమలు ఎక్కువగా చేరి వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుందని కాబట్టి ప్రజలు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త ఉండాలని ఆయన సూచించారు, ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి సింధు వైద్య సిబ్బంది మండలంలోని వివిధ గ్రామాల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## బీబీనగర్ మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సు




**-హాజరైన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 03 / మన వార్త జిల్లా ప్రతినిధి**
మంగళవారం రోజు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం అయిన భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో భాగంగా నేడు యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం మహదేవ్ పూర్ గ్రామంలో భూభారతి కార్యక్రమంలో పాల్గోన్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , ఆర్డీవో క్రిష్ణా రెడ్డి , తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి , రెవెన్యూ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ మాట్లాడుతూ నేటి నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు మొదలయ్యాయని , అందులో భాగంగా భువనగిరి నియోకవర్గం బీబీనగర్ మండలం మహదేవ్ పూర్ గ్రామం నుండి ప్రారంభమైంది అన్నారు. ఇట్టి రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని , గ్రామాలలోకి నేరుగా రెవెన్యూ అధికారులు వచ్చి సమస్యలను పరిశ్కరిస్తారని అన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి చట్టంతో రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని , రైతులు అత్మహత్య చేసుకోనే పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. ప్రతీ రైతుకు మేలు చేసే విదంగా భూ భారతి చట్టం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకోచ్చిందని స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈటెల,మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా మినీ హబ్ ప్రారంభం



**- అల్వాల్ లో ఆరోగ్యానికి శుభారంభం..**
**మల్కాజ్గిరి జిల్లా జూన్ 3 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** : అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇండియన్ ఆయిల్ సంస్థ సిఆర్ఎస్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ సర్వీసెస్ నిధులు ద్వారా మహిత స్వచ్చంద సంస్థ సహకారంతో దేశంలోనే మొట్ట మొదటిసారిగా రేడియేషన్ లేకుండా రొమ్ము క్యాన్సర్, కార్వికల్ క్యాన్సర్ ను తెలుసుకునే అత్యాధునిక స్క్రీనింగ్ ఇనిషియేటివ్ మిషన్ ను తెలంగాణ డయాగ్నస్టిక్స్ మినీ హబ్ ను మల్కాజ్గిరి లోక్ సభ నియోజకవర్గం ఎంపి ఈటెల రాజేందర్ తో కలిసి ప్రారంభించిన, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి డిఎంహెచ్ఓ డాక్టర్ ఉమ గౌరీ,డిప్యూటీ డాక్టర్ శోభ,ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సీజీఎం బద్రీనాథ్, కైలాష్, అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, మహిత డైరెక్టర్ రమేష్ శేఖర్ రెడ్డి, మంకెన శ్రీనివాస్ రెడ్డి నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ,బి ఆర్ ఎస్ నాయకులు, వైద్య సిబ్బంది,ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోండి



**చిన్న శంకరంపేట జూన్ 3(మన వార్తా ప్రతినిధి నరేందర్)**
భూ సమస్యలు పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టం కార్యక్రమాన్ని చేపట్టిందని మెదక్ ఆర్డిఓ రమాదేవి తెలిపారు మంగళవారం చిన్న శంకరంపేట మండల పరిధిలోని అంబాజీపేట లో నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సును ఆమె సందర్శించి రైతుల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు, ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ భూ సమస్యలు ఏవైనా ఉంటే అట్టి భూమికి సంబంధించిన పత్రాలను జత చేసి గ్రామ రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు, నేటి నుండి ఈనెల 20వ తేదీ వరకు భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, భూభారతి రెవెన్యూ సదస్సులు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటికి సంబంధించిన పత్రాలను విచారించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు,ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఈ సందర్భంగా రైతులు తమ భూ సమస్యలపై దరఖాస్తులను అందించారు, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మన్నన్, డిప్యూటీ తహసిల్దార్ ప్రభుదాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, సర్వేయర్ దుర్గ భవాని, సీనియర్ అసిస్టెంట్ వినయ్, ఎంపీ ఎస్ఓ ఈలియా, రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# టీఎస్ యూటీఎఫ్ ఎన్రోల్మెంట్ ప్రచార జాతా ప్రారంభం



**-జెండాను ఉపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజమంతరావు...**
**-ఉత్తమ ఫలితాలను సాదించిన విద్యార్థిని విద్యార్థులకు 67 సైకిళ్ల ఇచ్చాం...**
**-2026 సంవత్సరంకు గాను 200 సైకిళ్లను ఉచితంగా అందించే ప్రయత్నం...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 03 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లాలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆవరణలో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఎన్రోల్మెంట్ ప్రచార జాతా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న విద్యా కార్యక్రమాలు సమాజానికి వివరించే ప్రయత్నం యూ టీ ఎఫ్ చేయడం హర్షణీయం అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యార్హతలు , వృత్తి నిబద్ధత ఉన్న ఉపాధ్యాయుల కృషి వల్ల ఇటీవలి 10 వ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించడం జరిగిన విషయాన్ని తెలియజేసి నూతన విద్యార్థుల నమోదును పెంచడానికి కృషి చేయాలని కోరారు. ఉత్తమ ఫలితాలను సాదించిన విద్యార్థులకు 67 సైకిళ్లను ఉచితంగా అందించామని , ఈ సంవత్సరం 200 సైకిళ్లను ఉచితంగా అందించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ , ఏ.డి.ఎన్ ప్రశాంత్ రెడ్డి , టీ.జే.ఏ.సి నాయకులు ఎం.ఉపేందర్ రెడ్డి , యు.టీ.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ , జిల్లా నాయకులు ఎం.యాదయ్య , సైదులు , వనిత తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో విత్తనాల పంపిణీ



**-గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం, లాభసాటి వ్యవసాయానికి సోపానం...**
**వేములవాడ , జూన్ 03 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం యొక్క బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో జూన్ 3న రైతులతో రైతువేదిక కార్యాలయం వద్ద నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు వరి పెసర విత్తనాలు ఇవ్వడం జరిగింది. ఇట్టి విత్తనాలు యూనివర్సిటీ ద్వారా ధ్రువీకరించబడినవి మరియు నాణ్యమైన కల్తీ లేని విత్తనాలు. వీటితో రైతులు స్వయంగా విత్తనోత్పత్తి చేసుకోవచ్చు. అనంతరం రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలతో మరియు అధికారులతో పంటకు సంబంధించిన విషయాలపై చర్చించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. రైతులు ఈ కార్యక్రమంలో తెలుసుకున్న అంశాలను పాటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, సిరిసిల్ల, వ్యవసాయ శాస్త్రవేత్తలు, పి. మాధవి, ఏఎంసీ ఛైర్మెన్ రొండి రాజు,వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ఏఎంసీ డైరెక్టర్ ఖమ్మం గణేష్ , విద్యాసాగర్, పరశురాం వ్యవసాయ డివిజనల్ అధికారి రామారావు, జి. సాయికిరణ్ మండల వ్యవసాయాధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం డి. ఇనామిల్, డి. రాజు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# ఈనెల 6న యాదాద్రి జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన



**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 03 / మన వార్త జిల్లా ప్రతినిధి**
ఈ నెల 6వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడానికి విచ్చేస్తున్న నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రోజు మినీ మీటింగ్ హాల్ లో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలీస్ , రెవెన్యూ శాఖ , జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ , ఇ ఇ అర్ అండ్ బి , ఎస్సీ ఇరిగేషన్ , ట్రాన్స్ పోర్ట్ , ఎలక్ట్రిసిటీ , ఫైర్ , పంచాయితీ , ఈ ఈ పంచాయతీ రాజ్ , వైద్య శాఖ , మిషన్ భగీరథ , ట్రాన్స్ కో , హార్టికల్చర్ డిపిఆర్ఓ , సివిల్ సప్లై , ట్రాఫిక్ తదితర శాఖల ఏర్పాట్ల పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలు అధికారులు సంపూర్ణ సమన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. భద్రత ఏర్పాట్లు , శాంతి భద్రతలు , పూర్తి స్థాయిలో పోలీస్ బందోబస్తును పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులను , అగ్నిమాపక పరికరాలను , సేవలను అందుబాటులో ఉంచాలని అగ్నిమాపక శాఖను , అవసరమైన వైద్య ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య శాఖను , రోడ్ల మరమ్మత్తుల పనులను అర్.అండ్.బి , అధికారులు , శానిటేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా పంచాయితీ శాఖ , ఈ ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , జెడ్పీ సీఈఓ శోభారాణి , డిఆర్డిఏ నాగిరెడ్డి , ఏ.ఓ జగన్మోహన్ ప్రసాద్ , పోలీస్ అధికారులు , సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలలో తనిఖీ నిర్వహించిన అధికారులు



**నార్సింగి జూన్ 3 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో నకిలీ విత్తనాలు అమ్మిన వారి పై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ ఇన్చార్జి అధికారి హరి ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని అగ్రోస్ రైతు సేవా కేంద్రం తో పాటు పలు ఎరువుల దుకాణాలను స్థానిక ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్, వ్యవసాయ విస్తరణ అధికారిని విజృంభణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హరి ప్రసాద్ మాట్లాడుతూ అగ్రోస్ రైతు సేవా కేంద్రం తో పాటు పలు దుకాణాలలో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. తనిఖీ లో భాగంగా స్టాకు, స్టాకు రికార్డులను పరిశీలించామని దాదాపు అన్ని చోట్ల రికార్డులు సరి పోయాయని అన్నారు. ప్రస్తుతం వాన కాలం పంటల సమయము నడుస్తున్నందువల్ల రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు విత్తనాలు కొన్న బిల్లులను పంట కోత పూర్తయ్యేవరకు కాపాడుకోవాలని, అవసరమైతే కొన్న బిల్లు ప్రకారం చర్యలు తీసుకోవడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. నకిలీ విత్తనాలు అమ్ముతునట్లు తెలిస్తే తమ దృష్టికి తేవాలని, వారి పై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## అరుణాచల యాత్రకు ప్రత్యేక బస్ సౌకర్యం



**-హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ రవీంద్రనాథ్..**

**జమ్మికుంట/హుజురాబాద్ జూన్ 03( మన వార్త ప్రతినిధి):**అరుణాచల గిరి ప్రదక్షిణ యాత్రకు హుజురాబాద్ ఆర్టీసీ డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం కలదని, ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 09న మధ్యాహ్నం 2 గంటలకు హుజురాబాద్ బస్ స్టేషన్ నుంచి బస్ బయలుదేరి కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శనం, మరుసటి రోజు 10వ తేదీన రాత్రి వరకు అరుణాచలం చేరుకుని, 11వ తేదీన అరుణాచల గిరి ప్రదక్షి అనంతరము తిరిగి సాయంత్రం 4 గంటలకు ఆరుణాచలంలో బయలుదేరి 12వ తేదిన హుజురాబాద్ కి బస్ చేరుకుంటుందని డీఎం రవీంద్రనాథ్ తెలిపారు. సూపర్ లగ్జరీ బస్సుకు చార్జి పెద్దలకు రూ. 4,500, పిల్లలకు రూ. 3,800 గా నిర్ణయించబడినదని, అడ్వాన్స్ బుకింగ్ కొరకు ఈక్రింది ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు. 9959225924, 9704833971, 9247159535, 9441404841 కి ఆన్లైన్ రిజర్వేషన్ సౌకర్యం కుడా ఉన్నదని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎం సూచించారు.

## భీమ్రావుపల్లిలో భూభారతి రెవిన్యూ సదస్సు నిర్వహించిన రెవెన్యూ అధికారులు



**నార్సింగి జూన్ 3 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

మెదక్ జిల్లా నార్సింగి మండలం భీమ్రావుపల్లి గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని రెవెన్యూ అధికారులు నిర్వహించారు, రైతులు భూ సమస్యలపై అధికారులకు దరఖాస్తులు అందజేశారు,రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి నూతనంగా ప్రవేశ పెట్టిన భూ భారతీ చట్టం అమలుకు కలెక్టర్ ఆదేశాల ప్రకారం మండల పరిధి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని స్థానిక తహశీల్దార్ షేక్ కరీం తెలిపారు. సోమవారం ఆర్డీఓ కార్యాలయం లో భూ భారతీ లో సమస్యల పరిష్కారం పై సిబ్బందికి తర్ఫీదు నిచ్చారని అన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా మంగళవారం భీమ్ రావ్ పల్లి లో సదస్సును ఏర్పాటు చేశామని, ఇప్పటి వరకు గ్రామం నుంచి ఐదు ఫిర్యాదులు అందాయని, ఫిర్యాదులు స్వీకరించి వాటి రసీదులను ఇవ్వడం జరిగిందని అన్నారు. సదస్సులో తహశీల్దార్ టీమ్ లీడర్ గా, సిబ్బందికి హెల్ప్ డెస్క్, ఆన్లైన్ రికార్డు వెరిఫికేషన్, మానువల్ రికార్డు వెరిఫికేషన్, అప్లికేషన్ ఫైలింగ్ కౌంటర్, అప్లికేషన్ రిసీవ్డ్ కౌంటర్, డైలీ రిపోర్ట్ ఐదు కౌంటర్ల లో విధులు నిర్వహిస్తారని వివరించారు. సదస్సులో అందిన ఫిర్యాదుల స్వభావం, భూ సమస్య ప్రకారం ఇక్కడే పరిష్కారం చేస్తామని, ఫిర్యాదు ఆమోదించ బడిందా తిరస్కరణ కు గురి అయ్యిందా అన్న విషయం సభ ముగిసే సమయానికి అర్జీ దారులకు తెలుపుతామని అన్నారు. విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం మండలంలోని 7 గ్రామాలలో ఉదయం 9 గం నుంచి సాయంత్రం 4 వరకు ఆయా గ్రామాలలో జరిగే సదస్సులో ఫిర్యాదులను స్వీకరించి, రసీదు, సమస్య పరిష్కారం చేస్తామని, రైతులు, మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక తహశీల్దార్ షేక్ కరీం విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీధర్., సర్వే శ్రీకాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావు ప్రజానాయకుడు ఎన్ సీ సంతోష్



**-ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ ఆద్వర్యంలో ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు..**

**గజ్వేల్ జూన్ 03 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

మాజీ మంత్రి హరీష్ రావు జన్మదినం సందర్భంగా మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో బి ఆర్ ఎస్ యువ నాయకుడు ఎన్ సీ సంతోష్ ఆధ్వర్యంలో అంగడిపేట్ హనుమాన్ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి నిరుపేదలకు అరటిపండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎన్ సీ సంతోష్ మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ అన్న అంటే నేను ఉన్న అంటూ అందరి అభిమానం పొందిన మాజీ మంత్రి హరీష్ రావు ప్రజా నాయకుడు అని వారి జన్మదినం సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ ఆద్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని మాజీ మంత్రి హరీష్ రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు విష్ణు వర్ధన్ రెడ్డి, కొమరవెల్లి ప్రవీణ్, నరేందర్ రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం



**-రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి...**

**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు వెల్లడి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 03 / మన వార్త జిల్లా ప్రతినిధి**

భూమి కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా మంగళవారం రోజు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సూచించారు. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గోపాల్ పూర్ గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖిగా మాట్లాడిన అనంతరం వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ , రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి , రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 20వ తేదీ వరకు సదస్సులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా భూ భారతి కింద వచ్చిన అన్ని అర్జీలను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన , విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల తాసిల్దార్ దేశ్య నాయక్ , రెవెన్యూ అధికారులు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## భూ సమస్యలు మీ గ్రామంలోనే భూభారతి చట్టం ద్వారా పరిష్కారమవుతాయి



**-గోకారం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ఆకస్మిక తనిఖీ...**

**-దాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి...**

**-జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి వెల్లడి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 03 / మన వార్త జిల్లా ప్రతినిధి**

భూ సమస్యలు మీ గ్రామంలోనే భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతాయని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి అన్నారు. మంగళవారం రోజున రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో వలిగొండ మండలం వర్కట్ పల్లి గ్రామంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలకు ప్రభుత్వం కొత్తగా భూ భారతి (ఆర్. ఓ ఆర్) చట్టం అమలులో భాగంగా రెవెన్యూ అధికారులే మీ గ్రామానికి వచ్చి భూ సమస్యలను అడిగి పరిష్కరిస్తారన్నారు. రెవెన్యూ సదస్సులో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లో రెవెన్యూ అస్త్రాలను పరిశీలించారు. గ్రామంలోని రైతులను వారి భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ సమస్యలను తెలియజేసి భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతుందన్నారు. రిజిస్ట్రేషన్ , మార్పులు చేర్పులు , ఏమైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే మీ గ్రామంలోనే మీ ఇంటి దగ్గరికి రెవెన్యూ అధికారులు వచ్చి సమస్యలు పరిష్కరిస్తారన్నారు. భూ భారతిలో దరఖాస్తు పెట్టుకుంటే రైతులు అర్జీల తోపాటు పాసు పుస్తకం సమస్యలకు సంబంధించిన ఆధారాలను అధికారులకు అందజేయాలని అందజేసిన రోజే రెవెన్యూ అధికారులు మీ గ్రామంలోనే పరిశీలించి కోర్టు పరిధిలో ఉన్న అర్జీలు మినహా మిగతా వాటిని పరిష్కరిస్తారన్నారు. తీసుకున్న ప్రతి అర్జీని నమోదు చేసి రసీదు ఇవ్వడం జరుగుతుందన్నారు. తీసుకున్న అర్జీలను అదే రోజు గ్రామంలో పరిశీలించి అవసరమైతే క్షేత్రస్థాయిలో విచారిస్తారన్నారు. భూ భారతి సేవలు గ్రామంలో రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం వలిగొండ మండలం గోకారం ఐకెపి ధాన్యం కొనుగోలును కేంద్రాన్ని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి పరిశీలించి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. దాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. కొనుగోలు పూర్తి కావస్తున్నందున కొనుగోలు కేంద్రాన్ని మూసి వేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని లారీల ద్వారా వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. మిల్లులకు తరలించిన వెంటనే అన్లోడ్ చేసి ట్రక్ షీట్ లో వెంటనే నమోదు చేసి , 48 గంటల్లోనే రైతుల ఖాతాలలో డబ్బులు జమ అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు , కేంద్ర నిర్వాహకులు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలు వాడితే పంట దిగుబడి పెరుగుతుంది



**మల్యాల. జూన్ 03(మన వార్త ప్రతినిధి)**

పంట సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి, జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ సంవత్సరం "నాణ్యమైన విత్తనం – రైతన్నకు నేస్తం" అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా మల్యాల రైతు వేదికనందు విత్తన పంపిణీ కార్యక్రమం జరిగింది. మండలానికి 30 వరి విత్తన కిట్లు, 15 పెసర విత్తన కిట్లు రాగ అభ్యుదయ రైతులకు విత్తన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం: ప్రతి పంటలో నాణ్యమైన విత్తనాన్ని వాడినపుడు దిగుబడులు కనీసం 10–15 శాతం వరకు పెరిగే అవకాశాన్ని రైతులకు తెలియజేయడం. రైతులు ఒకసారి నాణ్యమైన విత్తనాన్ని వ్యవసాయ పరిశోధన స్థానం ద్వారా సేకరించి, కొన్ని సాగు సాంకేతికతలను పాటిస్తే అదే విత్తనాన్ని 2–3 సంవత్సరాల వరకు వాడుకోవచ్చు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి రెవెన్యూ గ్రామంలో ఎంపికైన ముగ్గురు అభ్యుదయ రైతులకు వ్యవసాయ పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేసిన నాణ్యమైన విత్తనం అందించబడుతుంది. ఎంపికైన రైతులకు విత్తనోత్పత్తిపై వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు అందించబడతాయి. ఈ విధంగా విత్తన సాంకేతికతను గ్రామ స్థాయికి తీసుకెళ్లడం ద్వారా, రానున్న 2–3 సంవత్సరాలలో ప్రతి గ్రామం విత్తన స్వయంసమృద్ధి సాధిస్తుందని వ్యావసాయాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. సాద్వి, శాస్త్రవేత్త (ప్రాంతీయ వరి పరిశోధన స్థానం, పొలస), కె. చంద్ర దీపక్, వ్యవసాయ అధికారి, తక్కల్లపల్లి ఛైర్మన్ తొట్ల చంద్ర శేఖర్, వ్యవసాయ విస్తరణ అధికారులు కారుణ్య కుమార్, మంజుల, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## వేములవాడ పౌర్ణమి సందర్భంగా అరుణాచల గిరి ప్రదక్షిణకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సర్వీసులు




**వేములవాడ జూన్ 03 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

పౌర్ణమి సందర్భంగా తమిళనాడులోని అరుణాచల గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తుల కోసం టి జి ఎస్ ఆర్ టి సి ప్రత్యేక బస్సు సదుపాయాన్ని కల్పించింది. వేములవాడ డిపో ఆధ్వర్యంలో జూన్ 9వ తేదీ సాయంత్రం వేములవాడ బస్టాండ్ నుండి ప్రారంభమయ్యే ఈ సూపర్ లగ్జరీ బస్సు కరీంనగర్ చేరుకుని, అక్కడినుంచి హైదరాబాద్ మీదుగా అరుణాచలానికి బయలుదేరుతుంది. ఈ ప్రత్యేక టూర్ ప్యాకేజీలో భాగంగా, భక్తులు ముందుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాణిపాక విఘ్నేశ్వర స్వామి దర్శనం చేసుకుంటారు. అనంతరం వెల్లూరులోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని సందర్శించి, జూన్ 10వ తేదీ రాత్రికి అరుణాచలంలో తలదించుకుంటారు. జూన్ 11న పౌర్ణమి నాడు అరుణాచలేశ్వర స్వామి వారి గిరి ప్రదక్షిణ పూర్తి చేసిన అనంతరం అదే రోజు సాయంత్రం తిరుగు ప్రయాణం ప్రారంభమవుతుంది. జూన్ 12 ఉదయం శ్రీశైలం సమీపంలోని శ్రీ అలంపూర్ జోగులాంబ అమ్మవారి శక్తిపీఠ దర్శనం జరగనుంది. అక్కడి నుండి అదే రోజు సాయంత్రానికి కరీంనగర్ మరియు అనంతరం వేములవాడకు చేరుకుంటారు. ఈ నాలుగు ప్రముఖ దేవస్థానాలపై ఆధారిత ప్యాకేజీకి ఒక్కో భక్తుడికి రూ. 4500గా నిర్ణయించింది. ఇందులో బస్సు ఛార్జీలు, టోల్, బోర్డర్ టాక్సులు, అన్ని సేవల ఛార్జీలు కలుపుకొని ఉన్నాయి. వేములవాడ, కరీంనగర్, సిరిసిల్ల సహా చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు తమ సమీప బస్టాండ్లు లేదా రిజర్వేషన్ కౌంటర్లలో టికెట్లు బుక్ చేసుకోవచ్చు. ప్యాకేజీకి సంబంధించిన పూర్తి వివరాలకు 9959225926, 7382851826, 9440521412 నంబర్లను సంప్రదించవచ్చు.

## విలాసాగర్ లో భూ భారతి రెవిన్యూ సదస్సు



**జమ్మికుంట, జూన్ 03( మన వార్త ప్రతినిధి):**

ధరణి పోర్టర్ లో జరిగిన తప్పిదాలను సవరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టం పథకం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చింది. ఇందులో భాగంగా గ్రామాలలో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వివిధ భూ సమస్యలపై 71 దరఖాస్తులు వచ్చినట్లు తహసిల్దార్ వెంకట్ రెడ్డి తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి రమేష్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నల్ల వెంకట రెడ్డి, నాయబ్ తహశీల్దార్ శ్రీనివాస్ ,గిర్దావర్లు సత్యనారాయణ,శంకర్, ఎం పీ ఓ లు,సర్వేయర్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మేలైన విత్తనాలు, భూసార పరీక్ష,పచ్చిరొట్ట ఎరువుల సాగు రైతులకు మేలు




**-భూసార పరీక్ష కోసం మట్టిని సేకరించిన అశ్వరావుపేట వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారిని డా. జంబమ్మ...**

**(బూర్గంపాడు /మనవార్త, 03 జూన్ 25)**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోభద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లిబంజర మరియు సోంపల్లి పరిసర ప్రాంతాల రైతుపొలాలను ఆదర్శ రైతు గాదె నర్సిరెడ్డి విజ్ఞప్తి మేరకు డా. జంబమ్మ అశ్వరావుపేట విశ్వవిద్యాలయం భూసార పరీక్ష నిమిత్తం మట్టిని సేకరించారు. భూసార పరీక్షలతో రైతులకు లాభాలు, భూసార పరీక్షల ద్వారా వచ్చిన ఫలితాలతో ఆ భూములో ఏయే పంటలు వేసుకోవాలి, ఎంత మోతాదులో ఎరువులు వాడాలనే విషయాం స్పష్టంగా తెలుస్తుందన్నారు. భూసార పరీక్షలతో పొలాల్లోని ప్రధాన పోషకాలు, సూక్ష్మ పోషకల స్థాయిని గుర్తించవచ్చు అదేవిధంగా రసాయన ఎరువులు పై అనవసర ఖర్చులు తగ్గించేందుకు అవకాశం ఉంటుందని, భూమిలో పోషకాలు తక్కువగా ఉంటే వ్యవసాయ అధికారుల సిఫారస్ మేరకు ఎరువుల పరిమాణాన్ని కొంతమేర పెంచి వేసుకోవాలని, భూమిలో పోషకాలు ఎక్కువగా ఉ ంటే ఎరువులను కాస్త తగ్గించి వేసుకోవాలని దీనిపై స్థానిక వ్యవసాయ అధికారుల సలహా తీసుకోవాలని, జింకు, ఇనుము, మెగ్నీషియం ,బోరాన్ వంటి సూక్ష్మ పోషక లోపాల గురించి కూడా తెలుసుకొని దానికి అనుగుణంగా నివారణ చర్యలు చేపట్టాలని, దీనివల్ల సాగులో ఎరువుల వాడకం తగ్గడంతో పాటు పెట్టుబడి ఖర్చు తగ్గి ఎరువుల నిరుపయోగం కాకుండా నివారించవచ్చు అలాగే అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులకు సూచించారు. అనంతరం బూర్గంపాడు వ్యవసాయవేదిక నందు కొత్త వరి వంగడాలను మినీ కిట్ల రూపంలో అందజేశారు. (డబ్ల్యూ.జి.ఎల్ )44 వెరైటీ వరి వంగడం 140 నుండి 145 రోజుల పంట వ్యవధి కలిగి మధ్యస్థ సన్నగింజ ఉండి హెక్టర్కు 7 నుండి 7.5 టన్నుల దిగుబడి ఇస్తుందనిమరో రకం (డబ్ల్యూ జి ఎల్) 1537 రకం 120 నుండి 125 రోజుల వ్యవధిలో పండుతుందని 7.5 నుండి 8 టన్నుల దిగుబడి హెక్టర్కు ఇస్తుందని ఇది కూడా మధ్యస్థ సన్న గింజలు కలిగి ఉంటుందని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ. తాతారావు, ఏవో. శంకర్, (ఏఈఓ) సరిత,వైష్ణవి రైతులు గాదె నర్సిరెడ్డి, తోకల అనిత, సీతయ్య కనుకు తదితరులు పాల్గొన్నారు.

## ఆండాలమ్మ వారికి నవ కలశ పంచామృతాభిషేకాలు



**-ఘనంగా శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 03 / మన వార్త జిల్లా ప్రతినిధి**

స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో మంగళవారం రోజు తెల్లవారుజామున సుప్రభాత సేవతో ప్రారంభమై రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. పూర్వ ఫాల్గుణ పుబ్బ నక్షత్రం సందర్భంగా శ్రీ ఆండాలమ్మ వారికి నవ కలశ పంచామృత అభిషేకాన్ని ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఉదయం 10:30 లకు శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో ప్రతినిత్యం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు చెరవాణి ద్వారా వారి సమాచారాన్ని తెలియపరిచారు.

## రైతు వేదికలో పలు కార్యక్రమాలు నిర్వహించిన వ్యవసాయ అధికారులు

**నార్సింగి జూన్ 3 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

నార్సింగి మండల కేంద్రంలోని రైతు వేదికలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం ఐసీఏఆర్ శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి మరియు సేంద్రియ వ్యవసాయ పద్ధతుల పై రైతులకు అవగాహన కల్పించారు. వరిలో వాడే వివిధ యంత్రాలను, డ్రోన్ల ఉపయోగం వలన కలిగే లాభాల పై రైతులకు పలు సూచనలు చేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన నాణ్యమైన విత్తనం రైతన్న నేస్తం అనే కార్యక్రమంలో భాగంగా డాక్టర్ శ్వేత (పీజేటీఏయూ) ఆధ్వర్యంలో విత్తనాలను పంపిణీ చేశారు. శ్వేత మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం నుంచి ప్రభుత్వం మండలం లోని ఏడు రెవిన్యూ గ్రామాలలో గ్రామానికి ముగ్గురు చొప్పున రైతులకు విత్తనాలు పంపిణీ చేశామని అన్నారు. రైతులు పంట పొలాల్లో స్వంతంగా విత్తనాలు తయారు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్, కృషి విజ్ఞాన కేంద్రం తునికి శాస్త్రవేత్త ఉదయ్ కుమార్, అప్పారావు, ఐఐఆర్ఆర్ శాస్త్రవేత్త ప్రసన్న పాండే, ఇన్చార్జి మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారిని విజృంభణ, రైతులు తదితరాలు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోండి



**తహసిల్దార్ శ్రీకాంత్ చేగుంట జూన్ 3 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని స్థానిక తహసిల్దార్ శ్రీకాంత్ ప్రారంభించారు, భూ సమస్యల పై రైతులు తమ దరఖాస్తులను రెవెన్యూ అధికారులకు అందజేశారు, ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ చేగుంట మండలంలో నేటి నుండి ఈనెల 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, రైతులు ఏమైనా తమ భూ సమస్యలు ఉంటే దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు, స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీకాంత్, డిప్యూటీ తాసిల్దార్ స్వప్న, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సంతోష్, జై భారత్ రెడ్డి, సర్వేయర్ రవీందర్ రెడ్డి తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సిరిసేడు పంచాయతీ నిధుల దుర్వినియోగంపై ఎంపిఓ విచారణ



**జమ్మికుంట/ఇల్లందకుంట, జూన్ 03( మన వార్త ప్రతినిధి):**

ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగంపై జవాజి అనిల్ జిల్లా పంచాయతీ అధికారి కి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇల్లందకుంట ఎంపీ ఓ విచారణ చేపట్టి నివేదిక అందించాలని ఉన్నంత అధికారుల ఆదేశానుసారం మంగళవారం ఎంపీఓ విచారణ చేపట్టారు. సిరిసేడు గ్రామపంచాయతీలో గతంలో విధులు నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి అంకుష్, గ్రామ ప్రత్యేక అధికారిగా ఉన్న వెంకటేశ్వర్లు, నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని విచారణలో తేలినందున పంచాయతీ రికార్డ్స్ సీజ్ చేసి జిల్లా పంచాయతీ అధికారి కి పూర్తి నివేదిక పంపిస్తామని అన్నారు. జిల్లా పంచాయతీ అధికారి నివేదిక ఆధారంగా శాఖాపరమైన చర్యలు తీసుకుంటారని ఎంపీ ఓ తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ...



**-పేద ప్రజలందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం...**

**-భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి....**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 03 / మన వార్త జిల్లా ప్రతినిధి**

పారదర్శకంగా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు అందజేయడం జరిగిందని భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళ వారం రోజున ఏకే ప్యాలెస్ లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ హనుమంతరావు , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు లతో కలసి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇళ్ళు లేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఒక పండుగ వాతావరణంలో పారదర్శకంగా పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. రేకులు , పై కప్పు లేని నిరు పేదలకు ప్రభుత్వం అండగా ఉంటూ 5 లక్షల సహాయం లబ్ధిదారులకు పభుత్వం అందిస్తుందన్నారు. ముందుగా బేస్మెంట్ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం లక్ష రూపాయలు వారి ఖాతాలో జమ చేస్తుందన్నారు. లబ్ధిదారులకు ఏ ఇబ్బంది లేకుండా ఇసుక కొరత లేకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ పడుతుందన్నారు. ప్రతి పేద వారికి ఇండ్లు ఇవ్వాలనే ఆశతో ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. ధనిక రాష్ట్రంలో పేద ప్రజల ఇబ్బందులు చూసి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినందుకు మనందరం ప్రభుత్వంకు ధన్య వాదములు తెలియజేయాల్సిన అవసరం ఉన్నది. భూమి ఉండి ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే ప్రతి పేద వారు అతి తొందరగా బేస్మెంట్ పూర్తి చేసుకొని పభుత్వం అందిస్తున్న 5 లక్షల సహాయం పొందాలన్నారు. బేస్మెంట్ పూర్తి చేసుకున్న వెంటనే ప్రభుత్వం మీ ఖాతాల్లో లక్ష రూపాయలు జమ చేయడం జరుగుతుందన్నారు. తదుపరి బేస్మెంట్ వాల్స్ , పై కప్పు కు ప్రభుత్వం ద్వారా పేదలకు అందజేయడం జరుగు తుందన్నారు. ప్రతి ఒక్క లబ్ధిదారులు అతి తొందరగా ముందుగా బేస్మెంట్ పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి , భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు , జడ్పీ సీఈఓ శోభారాణి , ఎస్సీ కార్పొరేషన్ శ్యామ్ సుందర్ , హౌసింగ్ పి. డి విజయ్ సింగ్ , ప్రజా ప్రతినిధులు , లబ్ధిదారులు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఏ సిపి కి శుభాకాంక్షల వెల్లువ..



**జమ్మికుంట, జూన్ 03( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట మండలం గంగ్రపల్లె గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త గంగ్రుపల్లి సేవ ఫౌండేషన్ అధ్యక్షులు గాదె ప్రభాకర్ పటేల్ మంగళవారం హుజురాబాద్ డివిజన్ ఏ సిపి మాధవి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో హుజురాబాద్ సిఐగా బాధ్యతలు చేపట్టి ప్రజల మన్నల్ని పొంది, అదే హుజురాబాద్ కు పదోన్నతి ద్వారా ఏసీపీగా రావడం సంతోషకరం అని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం పెద పిల్లలకు పెన్నులు, పెన్సిల్లు,నోట్ బుక్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తన మిత్ర బృందం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్ సేన..




**ఇల్లంతకుంట జూన్ 3 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన దాసరి లక్ష్మణ్ గత కొద్దిరోజుల క్రితం పిడుగు పడి మరణించగా మంగళవారం రోజున కేటీఆర్ సేన మానకొండూరు సోషల్ మీడియా అధ్యక్షులు ఓరుపుల రాములు వారి కుటుంబాన్ని పరామర్శించి 25 కేజీల బియ్యం కొత్త 5 లీటర్ల నూనె అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పత్తిరి అంజయ్య యాదవ్,బిఆర్ఎస్ నాయకులు ముద్దాల మల్లయ్య యాదవ్,దాసరి మల్లేశం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పెన్షన్లకు అర్హులైన వారి నుండి దరఖాస్తుల స్వీకరణ



**-అధికారులను ఆదేశించిన రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 03 / మన వార్త జిల్లా ప్రతినిధి**

పెన్షన్లకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించాలని రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరా రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం రోజున జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద రైతు ఆత్మహత్య కుటుంబాలు మరియు వితంతు పెన్షన్ ప్రతిపాదనలు తదితర అంశాలపై సెర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్ జిల్లా అదనపు కలెక్టర్ లు , డిఆర్డిఓ , రెవెన్యూ భాగాల సంబంధించిన అధికారులతో జూమ్ సమావేశం ద్వారా సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు , వృద్ధాప్య పెన్షన్లకు సంబంధించి ఆర్థిక సహాయం పొందే విధంగా దరఖాస్తుల స్వీకరించి ప్రతిపాదన రూపొందించాలన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వం నుండి పెన్షన్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. స్టేట్ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తు లను కూడా పెండింగ్ లో లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నిజాయితీగా పని చేయాలి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**హనుమకొండ జూన్ 03(మనవార్త ప్రతినిధి):**నిజాయతీగా పనిచేస్తూ పోలీస్ శాఖకు కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తూ ఎస్ఐగా పదోన్నతి పొందిన జనార్దన్, నారాయణ, సీతారాములు సీపీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను అందజేశారు. పోలీసులపై ప్రజలకు నమ్మకం కలిగేలా విధులు నిర్వహించాలని సీపీ ఎస్ఐలకు సూచించారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**–జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్..**

**చేగుంట జూన్ 3(మన వార్తా ప్రతినిధి నరేందర్)**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ సూచించారు మంగళవారం చేగుంట మండల లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది ఆశా వర్కర్లతో సమావేశాన్నీ నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ మాట్లాడుతూ గ్రామాల్లో ఆశ వర్కర్లు ప్రతిరోజు జ్వరం సర్వే నిర్వహించాలని, వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ఫీవర్ సర్వే నిర్వహించాలని వారికి అవగాహన కల్పించారు, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు, గ్రామాల్లో ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు, పిల్లలకు గర్భవతులకు అవసరమైన టీకాలను ఇప్పించాలన్నారు, ఇంటి పరిసరాలలో నీటిని నిలువ లేకుండా చూసుకోవాలని, నీరు నిలువ అయితే దోమల ప్రబలి వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని దోమలు ఎక్కువగా ఉండకుండా ఫాగింగ్, పిచికారి, చేసుకోవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనిల్ కుమార్, సిహెచ్ఓ సంపతి, సూపర్వైజర్ పద్మ, డాక్టర్ మృదుల, ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎం లు, మండలంలోని వివిధ గ్రామాల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల వద్ద పెరిగిన రద్దీ



**చిన్న శంకరం పేట జూన్ 3 (మన వార్త ప్రతినిధి నరేందర్)** మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం లోని మిర్జాపల్లి రేషన్ షాపుల వద్ద ప్రజలు బారులు తీరారు. రాష్ట్ర ప్రభుత్వం మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేస్తున్న నేపథ్యంలో మంగళవారం ఉదయం 8 గంటల నుంచి ప్రజలు రేషన్ బియ్యం కోసం బారులు తీరి కనిపించారు. ఈ సందర్భంగా రేషన్ షాప్ డీలర్ మహేష్ మాట్లాడుతు మూడు నెలలకు సరిపడా బియ్యం ఒకేసరి సరఫరా చేస్తున్న నేపథ్యంలో వేలిముద్రలు వేయడం, తూకంచేయడం ఆలస్యం కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఒక్క కార్డుకు వేలిముద్ర వేయడానికి దాదాపు 20 నుండి 25 నిమిషాల సమయం పడుతుందని, కేంద్ర, రాష్ట్ర ల బియ్యం రెండుసార్లు తూకం వేయాల్సిన అవసరం వస్తుందని, సర్వర్ కూడా సరిగ్గా రావడం లేదని, వీటిని ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన కోరారు.

### రెవెన్యూ సదస్సులో భూ సమస్యల పరిష్కారానికై బాధితులు దరఖాస్తు చేసుకోవాలి



**–తహశీల్దార్ చల్లా ప్రసాద్..**

**హసన్ పర్తి జూన్ 03(మనవార్త ప్రతినిధి)**:భూసమస్యల పరిస్కారమే ధ్యేయంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని హసన్ పర్తి మండల తహశీల్దార్ చల్లా ప్రసాద్ కోరారు.మంగళవారం మండలంలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 65 వ డివిజన్ దేవన్నపేట గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సును మండల రెవెన్యూ అధికారులు నిర్వహించారు.ఈ సందర్భంగా చల్లా ప్రసాద్ మాట్లాడుతూ రైతులు తమకు సంబంధించిన భూ సమస్యల పరిష్కారానికి ఈ నెల 3 తేదీ నుండి మండలంలోని అన్ని గ్రామాలలో ఈ నెల 20 వరకు జరుగుతున్న రెవెన్యూ సదస్సులలో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.సదస్సులో రైతులు పాల్గొని వారికి ఉన్న తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. తమ వ్యక్తిగత భూ సమస్యలపై రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకొని రసీదు తీసుకోవాలని కోరారు.ఈ సదావకాశాన్ని రైతులు ఉపయోగించు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసిల్దార్ రహీం పాషా,రెవెన్యూ ఇన్ స్పెక్టర్ ఫాజిల్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే నెరవేరుతున్న పేదవాడి సొంతింటికల



**–యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు..**

**జమ్మికుంట, జూన్ 03( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మరియు కాంగ్రెస్ గ్రామ కమిటీ నాయకులు లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీ ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ ప్రజా పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంతో, మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు దశాబ్ద కాలం తర్వాత తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వమే అందజేయడం జరిగిందని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఈ హుజురాబాద్ నియోజకవర్గానికి ఇవ్వలేదని ఏద్దేవా చేశారు. నేడు ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనలో అన్ని వర్గాలకు సంబంధించిన అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి న్యాయం జరుగుతుందని, ఇతర పార్టీల నాయకులు చేసేటువంటి తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని,అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది చెప్పారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు ప్రజల ఆశీర్వాదాలు ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు ఓరుగంటి రవీందర్ రావు, ఉపాధ్యక్షులు బోలవేనా శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేల్పుల ప్రశాంత్, ఇందిరమ్మ కమిటీ మెబర్స్ గుర్రపు సంపత్ రెడ్డి, వేల్పుల మేఘన, పర్లపెల్లి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద పెళ్లికి ఆర్థిక సహాయం అందజేసిన కేతిరెడ్డి..



**ఇల్లంతకుంట జూన్ 03 (మన వార్తా ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బంగారి మల్లేశం అటు నడుపుతూ జీవనం సాధిస్తున్నాడు వివాహం కుదరడంతో వివాహ ఖర్చులకు కేతిరెడ్డి నవీన్ రెడ్డిని సహాయం కోరగా మంగళవారం రోజున కేతిరెడ్డి నవీన్ రెడ్డి వెంటనే స్పందించి తన వంతు సహాయంగా 10వేల రూపాయలు బంగారి మల్లేశంకు అందజేశారు.అనంతరం నవీన్ రెడ్డి మాట్లాడుతూ బంగారి మల్లేశంకు ఏ సహాయం కావాలన్నా ఎల్లవేళలా అండగా ఉంటానని మనోధైర్యం ఇచ్చారు.

## భూ సమస్యల పరిష్కారానికి భూభారతి...

**–జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్..**



**ఇల్లంతకుంట జూన్ 03 (మన వార్త ప్రతినిధి):**భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు.మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఇల్లంతకుంట మండలంలో ముస్కాన్ పేట గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన రెవెన్యూ భూ సదస్సుల కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,భూ హక్కుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం వినియోగించుకొని జూన్ 3 నుంచి జూన్ 20 వరకు ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని,వీటి ద్వారా ప్రజల వద్దకు వెళ్లి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు.మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ నెంబర్ భూమికి సంబంధించిన అన్ని వివరాలతో అందించడం జరుగుతుందని అన్నారు.రాష్ట్రంలో ఇక నుంచి భూముల క్రయ విక్రయాలకు తప్పనిసరిగా మ్యాప్ జత చేయాలని,దీని కోసం తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా 7 వేల లైసెన్సెడ్ ప్రైవేటు సర్వేయర్లకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు.సాదా బైనమా దరఖాస్తులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రస్తుతం భూమి ఎవరి కబ్జాలో ఉంటే పంచనామా నిర్వహించి స్థానికంగా విచారణ చేసి వారికి పట్టాలు అందించేందుకు చర్యలు చేపట్టి భూ సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు.భూముల మ్యూటేషన్ సమయంలో కుటుంబ సభ్యులందరికీ తప్పనిసరిగా నోటీసులు జారీ చేయాలని,30 రోజుల లోపు ఈ ప్రక్రియ పూర్తి చేసేలా చట్టంలో మార్పులు తీసుకొని వచ్చామని అన్నారు.భూ యాజమాన్య వివాదాలను గతంలో సివిల్ కోర్టులో మాత్రమే పరిష్కారం ఉండేదని,ప్రభుత్వం తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు రెవెన్యూ కోర్టులను మళ్లీ ప్రవేశ పెట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు ఇల్లంతకుంట తహసిల్దార్ ఫారూఖ్,సంబంధిత అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పుట్టిన రోజున ఇల్లు బహుకరించిన నామా రవికిరణ్



**జహీరాబాద్, జూన్ (మన వార్త):** నామా రవికిరణ్ తన సొంత ఖర్చులతో పేద కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇవ్వడం అభినందనీయం అని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని జహీరాబాద్ పట్టణం బాగారెడ్డి పల్లి నిరుపేద మక్కల రాములు కుటుంబానికి మాజీ కౌన్సిలర్ నామా సుభద్రమ్మ ట్రస్ట్ వ్యవస్థాపకులు నామా రవికిరణ్ తన సొంత ఖర్చులతో ఇల్లు నిర్మించి కానుకగా ఇచ్చారు. రాములు భార్య గత కొంత కాలం క్రితం అనారోగ్యంతో మరణించగా, కూలి పని చేస్తూ తన 5 మంది కుమారులతో కనీస సౌకర్యాలు లేని, గోడల పై వేసుకున్న రేకుల చాటున జీవిస్తున్నాడు. ఉండేందుకు ఏమాత్రం సౌకర్యం లేని గోడల మధ్య దుర్భర జీవితాన్ని గడుపుతున్న బాధితుడి స్థితిని చూసి చలించిన నామా రవికిరణ్ సొంత ఖర్చులతో ఇల్లును నిర్మించి, హరీష్ రావు పుట్టిన రోజున బహుమతిగా ఇంటి తాళాలను, కొత్త బట్టలను బాధితుడికి అందించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి హరీష్ రావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం భోజనాలు ఏర్పాటు చేసి అన్నదానం చేశారు. ఎమ్మెల్యే మాణిక్ రావు నామా రవికిరణ్ ను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నామా రవికిరణ్ కుటుంబ సభ్యులు, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, బిఆర్ఎస్ నాయకులు బండి మోహన్, మహమ్మద్ యాకూబ్, అనుషమ్మ, మంజుల, పద్మజ, నరేష్ రెడ్డి, వెంకటేశం గుప్త తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం చోరీ..

**జమ్మికుంట, జూన్ 03( మన వార్త ప్రతినిధి):**
వారసంతలో ద్విచక్ర వాహనం చోరికి గురైందని బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ రామకృష్ణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. సిఐ వివరాల ప్రకారం మాచనపల్లి గ్రామానికీ చెందిన కాశవీన తిరుపతి మంగళవారం జమ్మికుంట లోని పశువుల అంగడికి తన గొర్రెను అమ్ముకోవడానికి వచ్చి అంగడిలో ఫ్యాషన్ **AP 15 BD** 1325 గల తన ద్విచక్ర వాహనాన్ని పెట్టి వెళ్లి తన పని ముగించుకొని తిరిగి వచ్చి చూసేసరికి తన ద్విచక్ర వాహనం కనబడక పోవడంతో చుట్టుపక్కల వేతికాడు ఆచూకీ తెలియలేదు, సుమారు దాని విలువ రూ .30 వేలు ఉంటుందనిఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## భారీ వర్షాల కారణంగా ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి



**ములుగు జూన్ 3 మనవార్త**
వచ్చే సంవత్సరం (2026)లో జరగనున్న మేడారం మహాజాతను విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.జిల్లా అధికారులను ఆదేశించారు.వర్షాకాలం రాబోతున్నందున ప్రకృతి వైపరీత్యాల నుండి ప్రజల ప్రాణ,ఆస్తి రక్షణ కొరకు ముందస్తు చర్యలు చేపట్టాలని,జిల్లాలో ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి సీతక్క రానున్న మేడారం మహా జాతరను,భారీ వర్షాలు పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శబరిష్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, డిఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు,గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి జిల్లా అధికారులతోసమీక్ష సమావేశం నిర్వహించారుఏదైనా సమస్య ఉంటే అగ్నిమాపక శాఖ అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలని, లైవ్ జాకెట్స్, చిన్న పడవలు, తాళ్లు, కటింగ్ పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. గోదావరి, జంపన్న వాగు వద్ద నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ముందస్తు ఏర్పాట్లపై అందరిని అప్రమత్తం చేయాలని తెలిపారు.రెస్క్యూ బృందాన్ని సిద్ధం చేయాలని, ఎవరు చేపలు పట్టకుండా అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలోని మండలాలలో 3 నెలలకు సరిపడా సరుకులు తీసుకోవాలని, ఏజెన్సీ ఏరియాలలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా తగు ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు.జూన్, జులై, ఆగస్టు నెలలో చౌక ధరల దుకాణాలలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.లోతట్టు ప్రాంతాలలో ప్రజల రక్షణ కోసం బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని, ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.వర్షాకాలంలో జిల్లాలో ఏర్పడే ప్రకృతి వైపరీత్యాల పరిస్థితులలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేసి ప్రజలకు భరోసా అందించాలని తెలిపారు.భారీ వర్షాలను, మేడారం మహా జాతర జిల్లా యంత్రాంగం సవాల్ గా స్వీకరించి అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఎస్ పి రవీందర్, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, మండల అధికారులు, మేడారం పూజారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల వెంకటేష్ ఎమ్మెల్యే అయితే మరెన్నో సేవలు చేస్తాడు అంటున్న ప్రజలు



**తలకొండపల్లి.జూన్ 3 మన వార్తా ప్రతినిధి**
తలకొండపల్లి మండల్ లో చుక్కాపూర్ గ్రామపంచాయతీ ఎడవల్లి గ్రామం కొండ్రి జంగమ్మ వైఫ్ ఆఫ్ రాములు. తెలంగాణ ప్రశాంత్రా సన్నాఫ్ భీమయ్య రాష్ట్ర నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ చారిటబుల్ ట్రస్ట్ రిటబుల్ ట్రస్ట్ ద్వారాఇండ్లనిర్మాణంలోభాగంగాఫినిషింగ్ సిమెంట్ ఇవ్వడం జరిగింది.ఈ రోజు నిరుపేద కుటుంబా సభ్యులు మాట్లాడుతూ ఎంతోమంది నిరుపేదలకు ఎనలేని సేవలు చేస్తున్న గొప్ప వ్యక్తి ఉప్పల వెంకటేష్ అని అలాంటి వ్యక్తి కల్వకుర్తి ఎమ్మెల్యేగా అయితే నిరుపేద ప్రజలకు ఎన్నో చేస్తాడని తమ ఇంటి నిర్మాణం కోసం భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా సిమెంట్, ఇప్పించడం జరిగింది ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈకార్యక్రమంలోమాజీ తాజా మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పార్టీ అధ్యక్షులు మల్లేష్ మల్లారెడ్డి లింగయ్య మల్లేష్ భిక్షమాచారి కరుణాకర్ రెడ్డి లక్ష్మమ్మ నరసింహ. భాష.తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సు భాగంగా మొదటి రోజు 52 దరఖాస్తులు...



**గంభీరావుపేట జూన్ 3 మన వార్త ప్రతినిధి.**
రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి లో భాగంగా భూభారతి చట్టంలో భాగంగా మంగళవారం రోజు కద్దు లింగంపల్లిరామానుజపూర్మల్లారెడ్డి పేట, మొదటిరోజు రెవెన్యూ సదస్సులు, ఎమ్మార్వో మారుతి రెడ్డి సమక్షంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో 52 దరఖాస్తులు , అందాయని ఎమ్మార్వో తెలిపారు,

## రైతన్నలు ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలని

# మాజీ మంత్రి హరీష్ రావు కు బిఆర్ఎస్ నాయకుల వినతి



**కడ్తాల్. జూన్ 3. మన వార్త ప్రతినిధి.**
**–మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు..**
గత బి.ఆర్.ఎస్ పదేళ్ల పాలనలో రైతులు రాజుగా బతికారని ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులు అనేక సమస్యలతోసతమతమవుతున్నారనిరైతులుఎదుర్కొంటున్న పలు సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరుతూ హైదరాబాద్ లో బిఆర్ఎస్ అగ్ర నాయకుడు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా,రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనరసింహారెడ్డి, ఆమనగల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డిలు కలిసి హరీష్ రావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం శాలువాతోఘనంగాసన్మానించి రైతులసమస్యలపై వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలు సక్రమంగా అమలు చేయకపోగా రైతన్నలు నడ్డి విరుస్తున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం వరి ధాన్యం కొనుగోలు ఆలస్యంగా జరుగుతుందని సన్న రకం వడ్లకు 500 బోనస్ ఇవ్వడం లేదని రైతు లకు పెట్టుబడి సాయం కింద అందించే రైతు భరోసా రావటం లేదని రైతు బీమా ఇన్సూరెన్స్ కంపెనీకి డబ్బులు చెల్లించకపోవడంతో రైతు బీమా కూడా రైతులకు అందే పరిస్థితి లేదని గుర్తు చేశారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీలకు సంబంధించి పెండింగ్ బిల్లులు విడుదల చేసిన అవి దేనికి సరిపోవని అన్నారు. గతంలో మాజీ సర్పంచులు చేసిన పనులకు బిల్లులు చెల్లించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని వారు మాజీ మంత్రి హరీష్ రావును కలిసి కోలినట్లు తెలిపారు.పలు సమస్యలు విన్న హరీష్ రావు వీటినన్నిటిని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసి అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరినట్లు తెలిపారు. ఈ సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడి రైతులకు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ లకు న్యాయం చేసే విధంగా చూస్తానని హరీష్ రావు హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.

# తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు ఆర్థిక సహాయం అందచేత



**– మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన సందర్భంగా...**
**– అనాధలుగా మారిన పిల్లలకు 53 వేలు రూపాయలు అందజేత...**
**– ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ...**
**– ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి...**
**– గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి..**

**గజ్వేల్ జూన్ 03 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
నిరుపేద కుటుంబానికి చెందిన రమేష్ రెండు రోజుల క్రితం మృతి సంవత్సరం క్రితం తల్లి పద్మ మృతి చెందడంతో ఇద్దరు పిల్లలు వరుణ్ తేజ్, పవన్ తేజ్ అనాధలుగా మారినారు. ఆదివారం బిఆర్ఎస్ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు నిత్యవసర సరుకులు ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామానికి చెందిన రమేష్ రెండు రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందాడు సంవత్సరం క్రితం రమేష్ భార్య పద్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఇద్దరు పిల్లలు అనాధలుగా మారినారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు 53 జన్మదినం సందర్భంగా 53 వేల రూపాయలు, నిత్యవసర సరుకులను తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి చేతుల మీదగా అందజేశారు. ఇలాంటి చేయూత ఎంతోమంది పేదవారికి, కరోనా కష్ట కాలంలో కూడా అనేక సేవా కార్యక్రమాలు నిరంతరం నిర్వహించే వ్యక్తిగా నిలుస్తారు. హరీష్ రావు స్ఫూర్తితోనే పేదవారికి చేయూత నిస్తున్నామని తెలిపారు. వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. హరీష్ రావు జన్మదిన సందర్భంగా అనాధలైన పిల్లల్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పారు. నిర్వాసిత గ్రామాలకు ఉపాధి లేక సంవత్సరము క్రితం రమేష్ భార్య పద్మ అనారోగ్యంతో హాస్పిటల్ లో ఉండడంతో మల్లన్న సాగర్ లో వచ్చిన ప్యాకేజీ డబ్బులు మొత్తం ఆమెకి ఖర్చు అయిపోవడంతో మృతి చెందింది. భర్త రమేష్ గత రెండు రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందడంతో ఇద్దరు పిల్లలు అనాధలైనారు. వారికి సొంత ఇల్లు కూడా లేకపోవడంతో ఇద్దరు పిల్లలు రోడ్డు మీద పడడం జరిగింది వారినీ హరీష్ రావు సహకారం కలెక్టర్ నోటీసులో పెట్టి ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని తెలిపారు. పిల్లలిద్దరిని ఎస్సీ హాస్టల్ లో చేర్పించి బిఆర్ఎస్ ప్రభుత్వం హరీష్ రావు ఆధ్వర్యంలో వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామంలోని పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పూజ లో కాంగ్రెస్ నాయకులు....



**గంభీరావుపేట జూన్ 3 మన వార్త ప్రతినిధి.**
గంభీరావుపేట మండల కేంద్రంలో మంగళవారం రోజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ , మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు ,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు కొమిరి శెట్టి, తిరుపతి, పంచాయతీ ఈఓ లక్ష్మణ్ , ఏ ఈ భవ్య , హాజరైనారు, ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ గంభీరావుపేట మండల కేంద్రానికి 106 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలు త్వరితగా చేపట్టుతున్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు, అలాగే ఎవరైతే అర్హులుగా ఉండి కూడా ఇండ్ల మంజూరు పట్టాలు రానివారు ఉంటే అధైర్య పడకుండి వారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు అండగా ఉంటారు ప్రతి ఒక్క అర్హుని కి లబ్ధి చేకూర్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ధీమా వ్యక్తపరిచారు, ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పార్టీ సోషల్ మీడియా శంకర్ తో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రాథమిక వ్యవసాయ సభ్యులు వివిధ సంఘాల నాయకులు కాలనీవాసులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ఇల్లంతకుంట జూన్ 03 (మన వార్త ప్రతినిధి):**
ప్రభుత్వం ప్రతిష్టాత్మక ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ఇల్లంతకుంట మండలం లోని శ్రీమాతా అన్నపూర్ణేశ్వరి ఫంక్షన్ హాల్ జంగంరెడ్డి పల్లెలో మంగళవారం రోజున ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీల విషయంలో ప్రతిపక్షాలు ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నం చేశాయని విమర్శించారు.ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ పూర్తిస్థాయిలో అమలు చేస్తామని,అందులో భాగంగానే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తూ భూమి పూజలు నిర్వహిస్తున్నామని చెప్పారు.ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలైన లబ్ధిదారులందరికీ ఇండ్లు నిర్మించి ఇస్తుందని,వెంటనే నిర్మాణాలు ప్రారంభించి తొందరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు.నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు.లబ్ధిదారులందరూ సకాలంలో నిర్మాణపు పనులు చేపట్టి ఇండ్ల ను నిర్మించుకునేందుకు తోడ్పాటు అందించాలని అధికారులకు సూచించారు.సొంతింటి సాకారం చేసే మహత్తర కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని,ఇది మరువలేని గొప్ప దినమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్,మాజీ ఎంపీపీలు ఉట్కూరి రమణారెడ్డి,గుడిసె ఐలయ్య యాదవ్,మాజీ ప్యాక్స్ చైర్మన్ ఐ రెడ్డి మహేందర్ రెడ్డి,మానకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకన్న,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,సీనియర్ నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేసిన వ్యవసాయ అధికారులు...




**రామాయంపేట**
**జూన్ 3 (మన వార్త ప్రతినిధి నరేందర్)** క్షేత్రస్థాయిలోని రైతులకు నాణ్యమైన విత్తనం అందుబాటులో ఉండే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి కార్యక్రమమే ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతి గ్రామానికి ఇద్దరు రైతులకు వరి ఒక రైతుకు పెసర ఫౌండేషన్ విత్తనాలను ఈరోజు వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో స్థానిక రైతు వేదిక రామాయంపేట నందు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి వ్యవసాయ సహాయ సంచాలకులు రాజ్ నారాయణ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో రైతులు నాణ్యమైన విత్తనం తయారు చేసుకునే విధంగా విత్తన దశ నుండి పంట కోత వరకు వివిధ సమయాల్లో రైతులకు సాంకేతిక సలహాలు అందిస్తూ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ సంయుక్తంగా రైతుల ద్వారా విత్తనాలను పండించి గ్రామస్థాయిలో వచ్చే సీజన్లో విత్తనాలను అందించడానికి ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీ సుమాలిని మాట్లాడుతూ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిరంతరం రైతులకు అధిక దిగుబడిన ఇస్తూ చీడపీడల సమస్యలను అధిగమిస్తూ రైతు ఆదాయం పెంచే విధంగా పరిశోధన ఫలితాలను క్షేత్రస్థాయిలో రైతులకు అందించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. స్థానిక వ్యవసాయ శాఖ వ్యవసాయ విస్తీర్ణ అధికారుల సంయుక్త పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ సీజన్ మొత్తం ఈ విత్తనాలు వేసినటువంటి రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా సాంకేతిక అంశాలపై అవగాహన కల్పిస్తూ అధిక దిగుబడును సాధించడానికి వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈరోజు జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వివిధ పంటలలో వాతావరణ ఆధారిత సూచనలను మరియు సాంకేతిక అంశాలపై వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల చేత రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా వివిధ పంటల్లో ఈ వానాకాలం సీజన్లో తీసుకోవాల్సిన చీడపీడల యజమాన్యం ఎరువుల యజమాన్యం కలుపు నివారణ పద్ధతుల గూర్చి అవగాహన కార్యక్రమంతో పాటుగా రైతులకు కలిగిన సాగుకు సంబంధించిన సలహాలను సందేహాలను నివృత్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ మంజూరు




**జమ్మికుంట, జూన్ 03( మన వార్త ప్రతినిధి ):** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు దోస్త్ (%ణూూ%) హెల్ప్ లైన్ సెంటర్ మంజూరు అయ్యిందని కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. రమేష్ తెలిపారు. డిగ్రీ లో అడ్మీషన్ల కోసం దోస్త్ ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునేటప్పుడు సాంకేతికమైన సమస్యలు, దరఖాస్తు పరమైన సమస్యలు, వెబ్ ఆప్షన్ల వంటి సమస్యలు తలెత్తినప్పుడు దోస్త్ హెల్ప్ లైన్ ద్వారా పరిష్కరించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల సౌకర్యార్థం కోసం కళాశాల విద్యశాఖ కమీషనరేట్ అధికారులకు విజ్ఞప్తి చేయగా, అధికారులు వెంటనే స్పందించి జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ మంజూరు చేసారని, హెల్ప్ లైన్ సెంటర్ ను మంజూరు చేసిన కళాశాల విద్యాశాఖ కమీషనర్ దేవసేన కు, కళాశాల విద్య శాఖ జాయింట్ డైరెక్టర్లు డా. రాజేంద్రసింగ్, డా. బాల భాస్కర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్ జిల్లాలోనే ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల తర్వాత జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకే దోస్త్ హెల్ప్ లైన్ మంజూరు చేయడం జరిగిందన్నారు. గతంలో ఏ సమస్య వచ్చినా విద్యార్థులు కరీంనగర్ లేదా హనుమకొండ వెళ్ళేవారని, ఇప్పుడు విద్యార్థులకు ఆ సమస్య లేదన్నారు. డిగ్రీ అడ్మీషన్ల కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు దోస్త్ ఆన్లైన్లో దరఖాస్తు స్వీకరణ, వెబ్ ఆప్షన్ల నమోదులో ఎలాంటి సమస్యలు తలెత్తిన కళాశాలలోని దోస్త్ కో-ఆర్డినేటర్ ఎల్. రవిందర్, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీకాంత్ లను 9491114511, 9949494549, 9849689956 లకు సంప్రదించగలరని సూచించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పిఏసిఎస్ ఆధ్వర్యంలో రైతులకు రుణాలు అందజేసిన చైర్మన్ బాదే చంద్రం



**రామాయంపేట**
**జూన్ 3 (మన వార్తా ప్రతినిధి నరేందర్)** మెదక్ జిల్లా రామాయంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా అక్కన్నపేట గ్రామానికి చెందిన బక్కన్నగారి యాదగిరి అనే రైతుకు రైతు నేస్తం పథకం క్రింద 1200000/- లక్షల రూపాయలు లోన్ పిఏసిఎస్ చైర్మన్ బాదే చెంద్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు భూమిని సాగు చేస్తూ అభివృద్ధి చేసుకోవడానికి ఈ పథకం ద్వారా లోన్స్ అందిస్తున్నామని మరియు షీప్. డైరీ. ట్రాక్టర్ తదితర దీర్ఘాకాళిక లోన్స్ సంఘం నుండి ఇస్తున్నామని రైతులు వినియోగించుకోవాలని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్ పరుపాటి సుధాకర్ రెడ్డి మరియు కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యోగ వాక్ కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఐ వెంకట రాజాగౌడ్



**రామాయంపేట**
**జూన్ 3 (మన వార్తా ప్రతినిధి నరేందర్)** ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న యోగ అవగాహన మరియు శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా పట్టణంలో యోగా వాక్ నిర్వహించారు. స్థానిక శివాజీ విగ్రహం వద్ద సీఐ వెంకట రాజా గౌడ్ ఈ వాక్ కార్యక్రమం ప్రారంభించారు. పట్టణ పురవీధుల గుండా సాగిన ఈ వాక్ కార్యక్రమంలో యోగ శిక్షకులు మద్దెల భరత్, వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుంకోజు దామోదర్ మరియు సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ వెంకటరాజా గౌడ్ మాట్లాడుతూ ప్రతిరోజు గంటపాటు యోగా చేయడం వల్ల శరీరానికి ఎంతో మేలు చేకూరుతుందన్నారు. ఇటువంటి ఆరోగ్యకరమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆయష్ శాఖకు అభినందనలు తెలిపారు.

## రెవెన్యూ సదస్సులతో భూ సమస్యల పరిష్కారం




**-ఆర్డీఓ రాంరెడ్డి**
**జహీరాబాద్, జూన్ 3 (మన వార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సులలో జహీరాబాద్ ఆర్డీఓ రాంరెడ్డి పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. జహీరాబాద్ డివిజన్ రాయికోడ్ మండలం ఔరంగానగర్, ఝరాసంఘం మండలం నర్సాపూర్, కృష్ణాపూర్ గ్రామాలలో జరిగిన రెవెన్యూ సదస్సులలో ఆర్డీఓ రాంరెడ్డి పాల్గొన్నారు. డివిజన్ లో గల రైతులు గ్రామాలలో జరిగే రెవెన్యూ సదస్సు లో భూములకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే రెవెన్యూ టీం కు దరఖాస్తు ద్వారా తెలపాలని అన్నారు. అనంతరం విచారణ జరిపి భూమి సమస్యను పరిష్కరించి బాధితుడికి న్యాయం చేస్తారని అన్నారు. రెవెన్యూ సదస్సులు నేటి నుండి జూన్ 20 వరకు జరుగుతాయని పేర్కొన్నారు.

## అంకితభావంతో సేవలు అందిస్తే మంచి గుర్తింపు



**జైనూర్: జూన్ 3 ( మాన వార్త)** ప్రతినిధి ప్రభుత్వ ఉద్యోగులు వెదువుల పట్ల అంకిత భావంతో పనిచేస్తే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని ఆసిఫాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటస్వామి అన్నారు. పదవి విరమణ పొందిన కెరమేరి మండల %ాజూా% అఖిల్ కు మంగళవారం జైనూర్ మండల కేంద్రంలోని కేరళ గ్రామర్ పాఠశాలలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఈ ఓ అఖిల్ కు శాలువాక కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏ డి ఏ వెంకటస్వామి మాట్లాడుతూ, అఖిల్ వ్యవసాయ శాఖ కేరమేరి మండలంలో శాఖ పరంగా మంచి సేవలు అందించాలని కొనియాడారు. పదవి విరమణ పొందినందుకు రానున్న రోజుల్లో కుటుంబ సమేతంగా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకక్షిస్తు సన్మానం చేశారు . ఈ కార్యక్రమంలో సిర్పూర్ యు, లింగాపుర్, కేరామేరి మండలాల ఏ ఓ లు ఆనంద్, ఉగేందర్, సంజయ్, ఏటీఎం శ్రీనివాస్, ఏ ఈ ఓ లు శేఖ్ ఖలీల్, రాజేందర్ ,మధు శేఖర్, రాము, స్వేత ప్రభావతి ,మూడు మండలాల %ాజూా% లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలి..



**ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు**

**హసన్ పర్తి జూన్03(మనవార్త ప్రతినిధి):**హన్మకొండ జిల్లా హాసన్పర్తి మండల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల సుమారు 200 లబ్ధిదారులకు నేడు ఎర్రగట్టుగుట్ట కే ఎల్ న్ ఫంక్షన్ హాల్ నందు మంజూరు పత్రాలను పంపిణీ చేసిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అనంతరం వ్యవసాయ శాఖ తరుపున రైతులకు నాణ్యమైన విత్తనాల ప్యాకెట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు అని తాము ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసే సమయంలో ఏదో ఒక సారి మీ ఇంటికి వస్తానని, ఒక తోబుట్టువు వలె అండగా ఉంటానని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని,400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయలు, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు,ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధిలో తీసుకెళ్తున్నారని,గత ప్రభుత్వం పెట్టిన ఒక్క పథకాన్ని కూడా రద్దు చేయకుండా వాటిని కొనసాగిస్తూ. నూతన పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,500 కు సిలిండర్,10 లక్షల ఆరోగ్య శ్రీ,నూతన రేషన్ కార్డులు,సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జెడ్పీ సీఈఓ,డిసివో,హౌసింగ్ పీడీ, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ ఆకారపు రాజు, కోడెపాక నరేష్, అల్ల దేవేందర్, ఆకారపు దుర్గయ్య, కోడెపాక సురేష్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ హెూమ్ ఫుడ్స్ ప్రారంభం..



**జమ్మికుంట, జూన్ 03( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలోని కొండూరు కాంప్లెక్ లో శంతోషి మాతా దేవాలయం ప్రక్కన దుబ్బాసి రాజు, రాజేశ్వరి నెలకొల్పిన గ్రామీణ హెూమ్ ఫుడ్స్ సెంటర్ ను సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్,మున్సిపల్ మాజి చైర్మెన్ రాజేశ్వరరావు పలువురు నాయకులతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఇంటిలోనికి అవసరంపడే నిత్యవసర సరుకులు ఈ గ్రామీణ హెూమ్ ఫుడ్స్ సెంటర్ లో లభించిందని,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జీడి మల్లేష్,దయ్యాల శ్రీనివాస్,మద్ది సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి కల్యాణ మహెూత్సవంలో పాల్గొన్నా కాంగ్రెస్ నాయకులు



**జూన్ 3 మన వార్తా ప్రతినిధి.** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో గ్రామ రజకుల ఆరాధ్య దైవం రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్నా ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ లు బి.నర్సింలు, ఎం. ఏ.అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి.ఆరీఫ్ రజక సంఘం నాయకులు కల్వకోలు వెంకటయ్య, కల్వకోల్ తిరుపతయ్య, కల్వకోల్ బాలస్వామి, కల్వకోల్ శ్రీనివాసులు, కల్వకోల్ యాదగిరి, కల్వకోల్ మల్లేష్, కల్వకోల్ యాదగిరి, కల్వకోల్ మల్లేష్ ,కల్వకోలు వెంకటయ్య, కల్వకోల్ వేణు,తదితరులు పాల్గొన్నారు

## రాజన్న కోడల సంరక్షణకు పకడ్బందీ చర్యలు



**-జీవాలకు మెరుగైన దాణా, పచ్చిగడ్డి ఇచ్చేలా ప్రణాళిక...**
**వేములవాడ, జూన్ 03 ( మన వార్త ప్రతినిధి)** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలోఅకాల వర్షాలు, అనారోగ్య కారణాలు, పరిమితికి మించి ఉండడంతో పలు కోడెలు మృతి చెందగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెంటనే స్పందించారు. వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలను ఆకస్మికంగా ఇప్పటికే పలుమార్లు తనిఖీ చేశారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి కోడెల సంరక్షణకు పకడ్బందీగా అన్ని చర్యలు కలెక్టర్ తీసుకుంటున్నారు. పక్కా ప్రణాళిక ప్రకారం అన్ని పనులు చేయిస్తున్నారు. గోశాల ఆవరణలో గుంతలు పడిన చోట, బురద, మిగతా స్థలాల్లో మొరం పోయించి, చదును చేయించారు. పారిశుధ్య పనులు చేయించి, పనులను స్వయంగా పరిశీలించి గోశాల ఆవరణను శుభ్రం చేయించారు. కోడెలకు మెరుగైన దాణా, పచ్చి గడ్డి అందించేలా ప్రణాళికలు సిద్ధం చేసి, త్వరగా అందేలా ఏర్పాట్లు చేశారు. 5 వెటర్నరీ వైద్యుల బృందం గోశాలలో ఉండి సేవలు అందిస్తున్నారు. పచ్చి గడ్డి సరఫరా కాంట్రాక్టర్ తో చర్చలు జరిపి రోజు సరఫరా చేసే ఒక ట్రాక్టర్ గడ్డికి బదులు, రోజు 10 టన్నుల (5 ట్రాక్టర్) గడ్డి వచ్చేలా ఏర్పాట్లు చేశారు.